ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.17.01.2026 సమయం. 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్ర ప్రభుత్వం విద్య , నీటిపారుదల రంగాలకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు.
2. రాష్ట్రంలోని పది మున్సిపల్ కార్పోరేషన్లు , 121 పురపాలక సంఘాల రిజర్వేషన్లను పురపాలక శాఖ ఖరారు చేసింది.
3. దేశ తొలి వందే భారత్ స్లీపర్ ట్రైన్ ను ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఈ రోజు పశ్చిమ బెంగాల్ లోని మాల్దాలో వర్చువల్ గా ప్రారంభించారు.
4. జంట నగరాల అస్తిత్వాన్ని దెబ్బతీసే చర్యలను ఉపసంహరించుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ. రామారావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**సిఎం – పబ్లిక్ మీటింగ్...**

రాష్ట్ర ప్రభుత్వం విద్య , సాగునీరు రంగాలకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. మహబూబ్ నగర్ జిల్లా పర్యటన సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రజాపాలన ప్రగతి బాట బహిరంగ సభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. ఉమ్మడి పాలమూరు జిల్లా వెనుకబాటుతనాన్ని పారద్రోలాలంటే నాణ్యమైన విద్య , సమృద్ధిగా సాగునీరు అందవలసి ఉందన్నారు. అందుకే ఈ రెండు రంగాలపై ప్రత్యేక దృష్టి సారించామని చెప్పారు. పేద విద్యార్థులకు ప్రపంచ స్థాయి నాణ్యమైన విద్యను అందించే సంకల్పంతో విద్యా ప్రమాణాల పెంపు పై దృష్టి కేంద్రీకరించామన్నారు. అంతకు ముందు పలు అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు.

**(బైట్.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి)**

కాగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు మహబూబ్నగర్ జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా 1,284 కోట్లతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. జడ్చర్ల మండలం చిట్టబోయిన పల్లిలో ట్రిపుల్ ఐటీకి భూమి పూజ నిర్వహించారు. మహబూబ్నగర్ లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటు, తాగునీటి శుద్ధి కేంద్రం , అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. నర్సింగ్ కళాశాల భవనానికి శ్రీకారం చుట్టారు.

**(పిటిసీ – మహబూబ్ నగర్)**

**పురపాలక సంఘాల రిజర్వేషన్లు...**

రాష్ట్రంలోని 10 మున్సిపల్ కార్పోరేషన్లు , 121 మున్సిపాలిటీల మేయర్లు , ఛైర్ పర్సన్స్ రిజర్వేషన్లు ఖరారయ్యాయి. రిజర్వేషన్లకు సంబంధించిన వివరాలను మున్సిపల్ శాఖ సంచాలకులు శ్రీదేవి మీడియాకు వెల్లడించారు. మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కేటాయించినట్లు తెలిపారు. ఎస్టీలకు 5 , ఎస్సీలకు 17, బీసీలకు 38 ఛైర్ పర్సన్ స్థానాలను కేటాయించామన్నారు. కార్పొరేషన్లలో ఎస్సీ , ఎస్టీలకు ఒకొక్కటి , బీసీలకు 3 స్థానాలు కేటాయించామని తెలిపారు. కొత్తగూడెం కార్పొరేషన్‌ను ఎస్టీ జనరల్, రామగుండం కార్పొరేషన్ ను ఎస్సీ జనరల్ , మహబూబ్‌నగర్ కార్పొరేషన్‌కు బీసీ మహిళకు రిజర్వు చేశారు. మంచిర్యాల, కరీంనగర్ కార్పొరేషన్ లను బీసీ జనరల్ అభ్యర్థులకు కేటాయించారు. జీహెచ్‌ఎంసీ కార్పొరేషన్‌తో పాటు ఖమ్మం , నల్గొండ, నిజామాబాద్ కార్పొరేషన్లను జనరల్ మహిళకు, గ్రేటర్ వరంగల్ జనరల్ అభ్యర్థికి రిజర్వ్ చేశారు.

**(డెస్క్ & పిటీసీలు)**

**కిషన్ రెడ్డి**

భాగ్య రెడ్డి వర్మ జీవితం ఎంతో మందికి స్ఫూర్తినిచ్చిందని , వారి ప్రేరణతో ఇప్పటికీ ఎంతో మంది సామాజిక కార్యక్రమాలు చేబడుతున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. సామజిక మార్పు కోసం భాగ్యారేడ్డి ప్రారంభించిన విద్యాసంస్థల్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉండని పేర్కొన్నారు. హైదరాబాద్ చాదర్ ఘాట్ భాగ్య మెమోరియల్ గర్ల్స్ హై స్కూల్ 83 వార్షికోత్సవంలో కేంద్ర మంత్రి మాట్లాడారు. ఆది హిందూ సోషల్ సర్వీస్ లీగ్ ఆధ్వర్యంలో నడుస్తున్న భాగ్య మెమోరియల్ గర్ల్ హై స్కూల్ ఎన్నో సామజిక ఉద్యమాలకు వేదిక అని అన్నారు. సామాజిక ఉద్యమకారుడిగా సంఘసంస్కర్తగా సామాజిక చైతన్యం కోసం పేద ప్రజలకు , మహిళలు విద్య అందించాలనే ఉద్దేశంతోనే అది హిందూ సోషల్ సర్వీస్ లీగ్ ను ప్రారంభించి పాఠశాలలనులను నెలకొల్పారన్నారు.

**(MSL)**

**మేడారం పాలక మండలి ఏర్పాటు**

మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతర ట్రస్ట్ బోర్డు ఏర్పాటు చేస్తూ దేవాదాయ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఇర్ప సుకన్య సునీల్ దొర ఛైర్మన్ గా 15 మంది డైరెక్టర్లలతో పాలక మండలిని ఏర్పాటు చేశారు. ఈరోజు జరిగిన పాలక మండలి ప్రామాణ స్వీకార కార్యక్రమంలో మంత్రి ధనసరి అనసూయ సీతక్క పాల్గొని బోర్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలియచేశారు.

**( డెస్క్)**

**ప్రధానమంత్రి – వందే భారత్ స్లీపర్ ట్రైన్**

భారత తొలి వందే భారత్ స్లీపర్ ట్రెన్ ప్రారంభమైంది. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఈరోజు పశ్చిమ బెంగాల్ లోని మాల్దాలో వర్చువల్గా జెండా ఊపి రైలును ప్రారంభించారు. హౌరా , గుహటీ మధ్య ఈ రైలు నడువనుంది. మరో ఏడు అమృత్ భారత్ రైళ్లను కూడా ప్రధాని ప్రారంభించారు. స్థానికంగా వివిధ రైలు , రోడ్డు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేశారు. పూర్తిగా

ఎయిర్ కండిషన్డ్ వందే భారత్ స్లీపర్ రైలులో మొత్తం 823 మంది ప్రయాణికుల సామర్థ్యం కలిగిన 16 ఆధునిక కోచ్‌లు ఉన్నాయి.

బైట్ : ప్రధానమంత్రి

NSD

**బండి సంజయ్**

రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అత్యధిక స్థానాలను కైవసం చేసుకుంటుందని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. సికింద్రాబాద్లోటజరిగిన 'బీజేపీ మున్సిపల్ ఎన్నికల విజయ సంకల్ప సమ్మేళనం 'లో కేంద్ర మంత్రి పాల్గొన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి ఒక్క ఛాన్స్ ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తమకు అవకాశం ఇస్తే మున్సిపాలిటీ, కార్పొరేషన్లలో అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తామన్నారు. రాష్ట్రంలో అత్యధిక కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు గెలిపిస్తే కేంద్రం నుండి అధిక నిధులు తేస్తామన్నారు.

**( డెస్క్)**

**కేటీఆర్**

జంట నగరాల అస్తిత్వం దెబ్బతీస్తే ఉపేక్షించబోమని బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. తారక రామారావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు నిరసన హక్కు లేకుండా చేసిందని ఆందోళన వ్యక్తం చేశారు. సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సారధ్యంలో జరపతలపెట్టిన శాంతియుత ర్యాలీని పోలీసులు అడ్డుకోవడం ప్రభుత్వానికి మంచిది కాదన్నారు. కోర్టు అనుమతి తీసుకొని మరో రోజు శాంతియుతంగా ర్యాలీని నిర్వహిస్తామన్నారు.

**(పిటిసీ హైదరాబాద్)**

**కూనమనేని సాంబశివరావు**

రేపటి నుంచి నాలుగు రోజులపాటు ఖమ్మంలో నిర్వహించనున్న భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) శత జయంతి ముగింపు ఉత్సవాలను పురస్కరించుకొని భారీ ర్యాలీ , బహిరంగ సభ నిర్వహించనున్నట్లు సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి , కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. ఈ సందర్భాంగా జరిగే మూడు రోజుల కార్యక్రమాలలో ఉభయ కమ్యూనిస్టు పార్టీల ప్రధాన కార్యదర్శులు డి.రాజా, ఎం.ఏ.బేబీ సహా 40 మంది దేశవిదేశాలకు చెందిన వామపక్ష పార్టీల నేతలు పాల్గొంటారని తెలిపారు.

**Byte ... కూనంనేని సాంబశివరావు**

**( పిటీసీ – ఖమ్మం)**

**సజ్జనార్**

లక్కీ డ్రా పేరిట జరగుతున్న మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ సూచించారు. సోషల్ మీడియాలో కొంత మంది ఇన్ ఫ్లుయెన్సర్లు కార్లు, బైక్స్, ఫ్లాట్స్, డీజేలు ఇస్తామంటూ లక్కీ డ్రా పేరుతో మోసాలు చేస్తున్నట్లు పోలీసుల దృష్టికి వచ్చిందన్నారు. అమాయక ప్రజల ఆశను ఆసరాగా చేసుకొని నిండా ముంచుతున్న ఇలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామంటూ సోషల్ మీడియాలో సజ్జనార్ ఒక వీడియోను పోస్టు చేశారు.

**(డెస్క్)**

**వింగ్స్ ఇండియా...**

ఆసియాలోనే అతిపెద్ద పౌర విమానయాన కార్యక్రమమైన ‘వింగ్స్ ఇండియా 2026’ను ఈ నెల 28 నుండి 31 వరకు హైదరాబాద్‌లోని బేగంపేట విమానాశ్రయంలో ప్రారంభించనున్నట్లు పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ కార్యక్రమం ప్రపంచ విమానయాన రంగ భవిష్యత్తును ప్రదర్శించనుందని పేర్కొన్నారు. పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో పాటుగా , ఈ నాలుగు రోజుల కార్యక్రమంలో 20కి పైగా దేశాల నుండి అధికారిక ప్రతినిధి బృందాలు పాల్గొంటాయని తెలిపింది.

( ప్రెస్ నోట్ )

**ఆస్కీ స్నాతకోత్సవం....**

అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా స్నాతకోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ డీన్ , సెంటర్ ఫర్ మేనేజ్‌మెంట్ స్టడీస్ డైరెక్టర్ నిర్మల బాగ్చి మాట్లాడారు. ఆస్కీ నుండి గ్రాడ్యుయేట్లయిన వారంతా మంచి స్థానంలో ఉన్నారన్నారు. వారంతా తమ హోదాల్లో ప్రతిభను కనబరుస్తునే సంస్థ ఖ్యాతిని నిలబెట్టాలని కోరారు. అత్యుత్తమ విద్యా నైపుణ్యాలతో వందలాది మంది ఈ సంస్థ నుండి గ్రాడ్యుయేషన్ గుర్తింపును పొందడం గర్వంగా ఉందన్నారు. పిజీడీఎం ప్రోగ్రామ్ లో గ్రాడ్యేయేషన్ పొందిన వారికి మేడల్స్ ప్రధానం చేశారు.

(ఎం ఎస్ ఎల్ )

**వాతావరణం...**

రాష్ట్రానికి హైదరాబాద్ వాతావరణ కేంద్రం వర్ష సూచన చేసింది. ఈరోజు నుండి ఈనెల 21 వరకు అన్ని జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. కాగా, రాష్ట్రంలో నిన్నటి వరకు చలి తీవ్రత కొంత తగ్గినప్పటికీ ... ఈరోజు నుండి కొద్ది రోజుల పాటు చలి పెరిగే అవకాశం ఉందని పేర్కొంది. ఫిబ్రవరి తొలి వారం నుండి ఎండలు తీవ్రంగా ఉంటాయని తెలియచేసింది.

( ప్రెస్ నోట్ )

**రాజన్న సిరిసిల్ల ... సీఎం కప్**

రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. సీఎం కప్ పోటీల ప్రారంభం సందర్భంగా సిరిసిల్ల జిల్లా కేంద్రంలో క్రీడాకారులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడారు. సీఎం కప్ పేరిట రాష్ట్రంలోని గ్రామీణ క్రీడాకారుపల

ప్రతిభను కూడా వెలికి తీయడం జరుగుతుందన్నారు. జాతీయ , అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ క్రీడాకారులు రాణించే విధంగా ప్రోత్సాహించడం కోసం కార్యాచరణ అమలవుతోందన్నారు.

**(పిటీసీ రాజన్న సిరిసిల్ల)**